కమలం కిరికిరి

- బీజేపీ జెండా ఏర్పాటు వివాదం
- వైఎస్సార్ విగ్రహం ముందు ఏర్పాటు చేయడంతోనిరసన వ్యక్తం చేసిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- భారీగా చేరుకున్న పోలీసులు

వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆటో డ్రైవర్లు

ఆరిలోవ: నగరంలోని తొమ్మిదో వార్డు జోడుగుళ్ల పాలెం జంక్షన్ శనివారం సాయంత్రం రాజకీయ రణరంగాన్ని తలపించింది. కొద్ది రోజుల్లో జరగనున్న బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుమారు పదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం ముందే బీజేపీ నాయకులు పార్టీ జెండా దిమ్మను నిర్మించి, జెండాను ఆవిష్కరించడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఆటో స్టాండ్ స్థలంలో.. వైఎస్సార్ విగ్రహానికి అడ్డుగా ఈ నిర్మాణం చేపట్టడాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులతో పాటు స్థానిక ఆటో డ్రైవర్లు అడ్డుకున్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

జీవీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే బీజేపీ నాయకులు ఆగమేఘాల మీద ఈ నిర్మాణం పూర్తి చేశారని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. సామాన్యులు చిన్న ఇల్లు కట్టుకుంటేనే హడావుడి చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంత బహిరంగంగా నిబంధనలు ఉల్లంఘిస్తుంటే కన్నెత్తి కూడా చూడకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు చేసినా ఏసీపీ స్థాయి అధికారులు కూడా స్పందించలేదని వారు మండిపడుతున్నారు.

పోలీసుల భారీ మోహరింపు

పరిస్థితి విషమించడంతో ద్వారకా, నార్త్ ఏసీపీలతో పాటు సుమారు వంద మందికి పైగా పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాల నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి చర్చలు జరిపినప్పటికీ, జెండాను తొలగించే ప్రసక్తే లేదని బీజేపీ నేతలు భీష్మించుకోవడంతో ప్రతిష్టంభన కొనసాగుతోంది. జెండాను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నేతృత్వంలో భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ధర్నాకు దిగడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన స్థానికుల్లో నెలకొంది.

'రెడ్‌బుక్' రాజ్యాంగమా?

జోడుగుళ్లపాలెంలో పదేళ్లుగా ఉన్న వైఎస్సార్ విగ్రహం ముందు, కావాలనే వివాదాలు సృష్టించేందుకు బీజేపీ నాయకులు పార్టీ జెండా ఏర్పాటు చేయడం దుర్మార్గం. ఇతర ప్రాంతాల్లో స్థలం ఉన్నప్పటికీ, రౌడీషీటర్ల కాపలా మధ్య ఇక్కడ దిమ్మ నిర్మించడం వారి కుట్రపూరిత రాజకీయాలకు అద్దం పడుతోంది. వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించి వాజ్‌పేయి విగ్రహాన్ని పెడతామనడం వారి అహంకారానికి నిదర్శనం. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టినా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం దారుణం. ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా స్పందించని తీరు చూస్తుంటే నగరంలో అధికార పక్షం కనుసన్నల్లోనే 'రెడ్‌బుక్' రాజ్యాంగం నడుస్తోందని అర్థమవుతోంది. జెండా తొలగించే వరకు మా పోరాటం ఆగదు.

–కోరుకొండ వెంకటరత్న స్వాతి, మాజీ కార్పొరేటర్

వివాదాలు మానుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం

జోడుగుళ్లపాలెంలో పదేళ్ల క్రితమే ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం ముందు, కావాలనే బీజేపీ నాయకులు పార్టీ జెండాను ప్రతిష్టించడం కేవలం గొడవలు సృష్టించడానికే. వేరే చోట స్థలం ఉన్నప్పటికీ ఇక్కడే జెండా పాతి వైఎస్సార్‌సీపీ శ్రేణులతో పాటు స్థానిక ఆటో డ్రైవర్లను కూడా ఇబ్బందులకు గురిచేయడం సరి కాదు. గొడవలతో ఏదో సాధిస్తామనుకోవడం బీజేపీ నేతల భ్రమ. తమ మొండి నిర్ణయాన్ని మార్చుకోకపోతే, ఆటో డ్రైవర్లను కలుపుకొని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతాం. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను అడ్డుకుంటాం.

–మొల్లి అప్పారావు, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, తూర్పు నియోజవర్గం

జెండా తొలగించాల్సిందే..

మేము కొన్ని దశాబ్దాలుగా జోడుగుళ్లపాలెంలో ఆటో స్టాండ్ ఏర్పాటు చేసుకుని, ఇక్కడ ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మా పొట్టకూటి కోసం కేటాయించుకున్న ఈ స్థలంలోనే ఇప్పుడు బీజేపీ నాయకులు జెండాను ఆవిష్కరించడం మాకు తీరని అన్యాయం. మిగిలిన స్థలంలో వాజ్‌పేయి విగ్రహం కూడా ఏర్పాటు చేస్తామంటున్నారని తెలిసింది.. అదే జరిగితే మా ఆటోలు ఎక్కడ నిలుపుకోవాలి? మా జీవనోపాధిని దెబ్బతీసే ఇలాంటి చర్యలను అస్సలు సహించం. ఇక్కడ ఏర్పాటు చేసిన బీజేపీ జెండాను వెంటనే తొలగించాలి. మాకు న్యాయం జరిగే వరకు ఆటో డ్రైవర్ల మంతా ఏకమై పోరాటం చేస్తాం.

–దాస్, ఆటో యూనియన్ అధ్యక్షుడు, జోడుగుళ్లపాలెం

వీవింగ్ యూనిట్

బీరువాలు తయారుచేస్తున్న ఖైదీలు

జైలు గోడల మధ్య లాభాల పంట

- ఖైదీ కార్మికుల 'నైపుణ్య' జైత్రయాత్ర రూ.1.54 కోట్ల ఉత్పత్తులు
- రికార్డు స్థాయిలో స్టీల్ యూనిట్ రూ. 95 లక్షల మేర ఉత్పత్తులు
- ఖైదీల చేతుల్లో కొత్త జీవితం

వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్న ఖైదీలు

ఆరిలోవ: కేంద్ర కారాగారం కేవలం శిక్షా స్మృతిగానే కాకుండా, ఖైదీల జీవితాల్లో కొత్త వెలుగులు నింపే పారిశ్రామిక కేంద్రంగా మారుతోంది. ఇక్కడ నిర్వహిస్తున్న వివిధ రకాల పరిశ్రమలు ప్రస్తుతం లాభాల బాటలో పయనిస్తూ, కారాగార సంక్షేమ నిధికి భారీగా ఆదాయాన్ని సమకూర్చిపెడుతున్నాయి. శిక్ష అనుభవిస్తున్న ఖైదీలే ఇక్కడ కార్మికులుగా మారి, తమ నైపుణ్యంతో నాణ్యమైన వస్తువులను తయారు చేస్తున్నారు. జైళ్ల శాఖ వీరికి చేతినిండా పని కల్పించడమే కాకుండా, వారి ద్వారా వస్తున్న ఆదాయాన్ని తిరిగి వారి సంక్షేమం కోసమే వినియోగిస్తోంది. ఇక్కడి ఉత్పత్తులు బయట మార్కెట్లోని వస్తువులకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉండటం విశేషం.

మొదటి స్థానంలో స్టీల్ యూనిట్

ఈ కారాగారంలో స్టీల్ పరికరాల తయారీ, బేకరీ, చేనేత (వీవింగ్), పాడి పరిశ్రమ, వ్యవసాయం వంటి విభిన్న యూనిట్లు విజయవంతంగా నడుస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ పరిశ్రమల ద్వారా మొత్తం రూ. 1.54 కోట్ల విలువైన వస్తువులు ఉత్పత్తయ్యాయి. వీటిలో స్టీల్ యూనిట్ అత్యధికంగా రూ. 95 లక్షల విలువైన ఉత్పత్తులతో ప్రథమ స్థానంలో నిలిచింది. దీని ద్వారా జైలుకు రూ. 13 లక్షల నికర ఆదాయం లభించింది. అలాగే వీవింగ్ యూనిట్ ద్వారా రూ. 17 లక్షలు, డెయిరీ ద్వారా రూ. 22 లక్షలు, బేకరీ ద్వారా రూ. 14 లక్షలు, వ్యవసాయం ద్వారా రూ. 6.50 లక్షల విలువైన ఉత్పత్తులు వచ్చాయి. అయితే, గత ఏడాదితో (రూ. 1.71 కోట్లు) పోలిస్తే ఈసారి ఉత్పత్తిలో కొంత తగ్గుదల కనిపించినప్పటికీ, ప్రధాన పరిశ్రమలు మాత్రం నిలకడగా రాణిస్తున్నాయి. ఇక్కడ తయారయ్యే వస్తువులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో మంచి గిరాకీ ఉంది. స్టీల్ యూనిట్‌లో తయారయ్యే బీరువాలు, ఎస్-టైపు కుర్చీలు, ఆసుపత్రి పడకలు, పాఠశాల బెంచీలను వివిధ కార్యాలయాలు ముందుగానే బుక్ చేసుకుంటున్నాయి. అలాగే బుక్ బైండింగ్ యూనిట్‌కు కోర్టుల నుండి భారీగా ఆర్డర్లు వస్తున్నాయి. వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ పద్ధతిలో పండించే కూరగాయలు, మామిడి, కొబ్బరి ఉత్పత్తులను జైలు అవసరాలకు పోను మిగిలిన వాటిని 'సుధార్ కేంద్రం' ద్వారా ప్రజలకు విక్రయిస్తున్నారు. పాడి పరిశ్రమలో మేలుజాతి ఆవులు, గేదెల ద్వారా వచ్చే పాలను ఖైదీల అవసరాలకు మరియు బేకరీ యూనిట్‌కు ఉపయోగిస్తున్నారు. బేకరీలో తయారయ్యే రొట్టెలు, బిస్కెట్లు, కేకులు ఖైదీల బంధువులతో పాటు నగరవాసులను కూడా ఆకట్టుకుంటున్నాయి.

200 మంది ఖైదీలు కార్మికులుగా..

సుమారు 200 మంది ఖైదీలు ఈ పరిశ్రమల్లో నిత్యం శ్రమిస్తున్నారు. వీరికి జైలు అధికారులు నిర్ణీత వేతనాలు చెల్లిస్తారు. వారు శిక్షా కాలం ముగిసి విడుదలయ్యే సమయంలో ఆ మొత్తాన్ని వారికి అందజేస్తారు, తద్వారా వారు బయటి ప్రపంచంలో కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి ఈ నగదు ఎంతో తోడ్పడుతుంది. కారాగారంలోని క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో అందరూ కలసిమెలిసి పనిచేస్తూ ఆదాయం గడించడమే కాకుండా, వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటున్నారు. జైలు అధికారులు తీసుకుంటున్న ఈ సంస్కరణలు ఖైదీల పరివర్తనకు, జైళ్ల శాఖ ఆర్థిక బలానికి ఎంతగానో దోహదపడుతున్నాయి.

నిరంతరం ఉత్పత్తులు జరుగుతాయి

విశాఖ కేంద్ర కారాగారంలోని పరిశ్రమల్లో నిరంతరాయంగా ఉత్పత్తులు జరుగుతున్నాయి. ఇక్కడ స్టీల్ యూనిట్‌తో పాటు పాడి, వ్యవసాయం, బేకరీ పరిశ్రమలు గణనీయమైన ఫలితాలను ఇస్తున్నాయి. వీటి ద్వారా ఖైదీలకు ఉపాధి కల్పించడమే కాకుండా, వారు పొందే వేతనాలు వారి కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయి. ఖైదీల నైపుణ్యాన్ని పెంపొందిస్తూ, వారిని సామాజిక బాధ్యతాయుతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే మా ప్రధాన ఉద్దేశం.

–ఎం.మహేష్‌బాబు, పర్యవేక్షణాధికారి, విశాఖ కేంద్ర కారాగారం

ఉరితాళ్లతో వినూత్న నిరసన

11వ రోజుకు చేరుకున్న నైట్ ఫుడ్ కోర్ట్ వ్యాపారుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న చిరు వ్యాపారులు

బీచ్‌రోడ్డు: నగరంలోని సెంట్రల్ పార్క్ సమీపంలో ఉన్న నైట్ ఫుడ్ కోర్టును పునఃప్రారంభించాలంటూ వ్యాపారులు చేస్తున్న పోరాటం ఉధృతమవుతోంది. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద వారు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారానికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఫుడ్ కోర్టు మహిళా వ్యాపారులు మెడకు ఉరితాళ్లు వేసుకుని తమ గోడును వెళ్లబోసుకుంటూ వినూత్నంగా నిరసన తెలిపారు.

ఆర్థిక ఇబ్బందుల్లో వ్యాపారులు

గత ఏడు నెలలుగా ఫుడ్ కోర్టు మూతపడటంతో తమ జీవనోపాధి దెబ్బతిందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ముద్రా లోన్లు, పీఎం స్వానిధి పథకం కింద తీసుకున్న రుణాలను కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రస్తుతం ఆత్మహత్యలే శరణ్యమనే పరిస్థితికి చేరుకున్నామని కన్నీటి పర్యంతమయ్యారు. దక్షిణ నియోజకవర్గంలో ఎంతో ఆదరణ పొందిన ఈ నైట్ ఫుడ్ కోర్టును తొలగించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

ప్రభుత్వం స్పందించాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. గతంలో మాదిరిగానే సెంట్రల్ పార్క్ వద్ద నైట్ ఫుడ్ కోర్టును నిర్వహించుకునేలా జీవీఎంసీ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె. శ్రీకాంత్, ఎం. ప్రసాద్, కార్యదర్శి ఎం. లలిత కుమారి, సభ్యులు దుంగ శ్రీను, బొగ్గు శ్యామ్, లక్ష్మి మరియు పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు సందీప్



సందీప్‌ను అభినందిస్తున్న హెచ్ఎం అరుణ కుమారి

సబ్బవరం: మండలంలోని రావలమ్మపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి కర్రి సందీప్ జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ నెల 9, 10 తేదీల్లో ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి అండర్-14 రగ్బీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు సందీప్ ఎంపికయ్యాడు. గ్రామీణ ప్రాంత పాఠశాల నుంచి జాతీయ స్థాయికి ఎంపికవ్వడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. అరుణ కుమారి, వ్యాయామ ఉపాధ్యాయుడు కె. గోవిందరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సబ్బవరపు కృష్ణ, గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు చొక్కాకుల గోవింద్ సందీప్‌ను అభినందించారు. క్రీడల్లో క్రమశిక్షణతో రాణించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

7న ఇగ్నో 39వ స్నాతకోత్సవం

ఎంవీపీకాలనీ: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) విశాఖ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన 39వ స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. జైల్ రోడ్డు దరి విశాఖ ఉమెన్స్ డిగ్రీ కళాశాల వేదికగా జరగనున్న ఈ వేడుకల్లో ఏపీ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య టి.శ్రీనివాస్ అతిథిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డిగ్రీ, పీజీలతో పాటు డిప్లమో పట్టాలను ప్రదానం చేయనున్నారు.

పలు ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దువ్వాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు.

- ఎర్నాకుళం జంక్షన్-ముజఫర్‌పూర్ (06085) వీక్లీ స్పెషల్ ఈ నెల 10, 17, 24 తేదీల్లో (ప్రతి శుక్రవారం) రాత్రి 9.30 గంటలకు ఎర్నాకుళం జంక్షన్‌లో బయల్దేరి మరుసటిరోజు రాత్రి 11.05 గంటలకు దువ్వాడ చేరుకొని అక్కడి నుంచి రాత్రి 11.07 గంటలకు బయల్దేరి నాల్గో రోజు ఉదయం 7.30 గంటలకు ముజఫర్‌పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ముజఫర్‌పూర్-ఎర్నాకుళం జంక్షన్(06086) వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 13, 20, 27 తేదీల్లో (ప్రతి సోమవారం) రాత్రి 9.15 గంటలకు ముజఫర్‌పూర్‌లో బయల్దేరి బుధవారం తెల్లవారు 2.40 గంటలకు దువ్వాడ చేరుకొని, అక్కడి నుంచి 2.42 గంటలకు బయల్దేరి గురువారం ఉదయం 10.45 గంటలకు ఎర్నాకుళం జంక్షన్ చేరుకుంటుంది.
- ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-బరౌని (06039) వీక్లీ స్పెషల్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్‌లో ఈ నెల 12,19,26 తేదీల్లో (ప్రతి ఆదివారం) రాత్రి 11.50 గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2.50 గంటలకు దువ్వాడ చేరుకొని, అక్కడి నుంచి 2.52 గంటలకు బయల్దేరి మంగళవారం రాత్రి 8 గంటలకు బరౌని చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరౌని-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ (06040) వీక్లీ స్పెషల్ ఈ నెల 15, 22, 29 తేదీల్లో (బుధవారం) రాత్రి 9 గంటలకు బయల్దేరి శుక్రవారాల్లో తెల్లవారు 2.32 గంటలకు దువ్వాడ చేరుకొని, అక్కడి నుంచి 2.35 గంటలకు బయల్దేరి అదే రోజు సాయంత్రం 6 గంటలకు ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9666909050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి, భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి. నెం.30-82-1/29, ప్లాట్ నెం.29 పార్ట్, టి.ఎస్.నెం.60/2, రోడ్డు నెం.3, వార్డు నెం.53, జోన్ 5, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం - 530044. వేరొక చిరునామా: శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి, భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి.నెం.2-38/1, రామాలయం వీధి, చౌదువాడ, కె.కోటపాడు - 531034. వేరొక చిరునామా: శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి, భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి.నెం.30-83-20, కణితి రోడ్డు, ఆర్‌హెచ్ కాలనీ, వడ్లపూడి, విశాఖపట్నం - 530046. శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, తండ్రి : అప్పన్న, డి. నెం.30-82-1/29, ప్లాట్ నెం.29 పార్ట్, టి.ఎస్.నెం.60/2, రోడ్డు నెం.3, వార్డు నెం.53, జోన్ 5, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం - 530044. వేరొక చిరునామా: శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, తండ్రి :అప్పన్న, డి.నెం.2-38/1, రామాలయం వీధి, చౌదువాడ, కె.కోటపాడు - 531034. వేరొక చిరునామా: శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, తండ్రి: అప్పన్న, డి.నెం.30-83-20, కణితి రోడ్డు, ఆర్‌హెచ్ కాలనీ, వడ్లపూడి, విశాఖపట్నం - 530046. డిమాండ్ నోటీసు తేది: 05-04-2024

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.04.04.2024 నాటికి రూ.43,98,296/- + తేది.05.04.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.23-03-2026 నాటికి రూ.54,36,114.94 పై + తేది.24.03.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తుల వివరములు:

పెదగంట్యాడ ఎస్.ఆర్.ఓ వద్ద రిజిష్టరు కాబడిన తేది.21.11.2012 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2618/2012 ప్రకారం శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీదేవి, భర్త : సిరిమిశెట్టి పోతురాజు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: విశాఖపట్నం, పెద గంట్యాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, జివిఎమ్‌సి పరిధి, వడ్లపూడి గ్రామం, తిరుమల నగర్, రోడ్ నెం.3 వద్ద, సర్వే నెం.60/2 లోని ప్లాట్ నెం.29 పార్ట్ (అప్రూవ్డ్ వుడా లే అవుట్ బిఎల్‌పి నెం.36/92, ఎల్‌పి నెం.23/96)తో కూడిన మొత్తం 267 చ.గ.ల విస్తీర్ణంలో ఉత్తరం వైపు 133.33 చ.గ.ల లేదా 111.481 చ.మీ.ల విస్తీర్ణం గల స్థలం అందు డోర్ నెం.30-82-1/29తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఎమ్.వి. ప్రసాద్ గారి భవనం, దక్షిణం : ఇట్ల అనురాధ గారికి చెందిన ఆస్తి, పడమర : 33 అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : 40 అ.ల వెడల్పు రోడ్డు. స్థలం కొలతలు : తూర్పు వైపు: 30 అ.లు లేదా 9.14 మీ.లు, దక్షిణం వైపు : 40 అ.లు లేదా 12.19 మీ.లు, పడమర వైపు: 30 అ.లు లేదా 9.14 మీ.లు, ఉత్తరం వైపు : 40 అ.లు లేదా 12.19 మీ.లు.

రిజర్వు ధర : రూ.1,10,04,000/- ధరావత్తు : రూ.11,00,400/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

గమనిక : ఋణగ్రహీత ఎస్.ఎ. నెం.251/2025 డిఆర్‌టి, విశాఖపట్నంలో దాఖలు చేసినారు. కానీ, స్టే లేదు.

ఇ-వేలం తేదీ : 22-04-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:06-04-2026 నుండి 04-04-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించబడినది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:23-03-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చికెన్ ధరలు

చికెన్ (కిలో) (వెన్‌కాబ్)	
ఫారం ధర	: రూ.125
బ్రాయిలర్ (లైవ్)	: రూ.145
స్కిన్	: రూ.260
స్కిన్‌లెస్	: రూ.270

కోడిగుడ్ల ధరలు

	రూ.లలో (వందకు)
విశాఖ	440.00
విజయనగరం	444.00
శ్రీకాకుళం	444.00

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Real Estate

FLAT FOR SALE

■ Flat for Sale in Vizag 1225 sft 2.5 BHK, undivided share of 60 sq.yards with coveredcar parking. Located in prime area of Balaji Nagar, close to Dutt Building and AndhraUniversity Engineering College. Genuine buyers Contact for Details : 7622888788 [WB- 49332]

PLOT FOR SALE

■ ఆనందపురం గూగుల్ డేటా సెంటర్ కు అతిచేరువలో VMRDA అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీ లో ప్లాట్స్ అమ్మకంనకు కలవు, లోన్ సౌకర్యం కలదు. సంప్ర : 99593 20699 [V- 0007]

■ పెందుర్తి - చింతలపాలెం కొత్త లేఅవుట్‌లో రెడి టు కన